

టీటీడీకి బ్యాటరీ వాహనం విరాళం

ప్రజాశక్తి- తిరుమల: గుంటూరుకు చెందిన వై.రఘునాథ్ రెడ్డి సోమవారం ఉదయం టీటీడీకి రూ.5.45లక్షల విలువైన బ్యాటరీతో నడిచే వాహనాన్ని విరాళంగా అందించారు. తిరుమల అన్నమయ్య భవనం వద్ద దాత టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డికి బ్యాటరీ వాహనం తాళాలు అందజేశారు. చెన్నై స్థానిక సలహా మండలి ఛైర్మన్ శేఖర్‌రెడ్డి, డిఐ జానకిరామరెడ్డి పాల్గొన్నారు.

హాస్టళ్ల మరమ్మతులకు పరిశ్రమల యాజమాన్యాలు

సహకారం అందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-తిరుపతి సిటీ, తిరుపతి టౌన్: జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు అత్యవసర మరమ్మతుల కోసం జిల్లా పరిశ్రమాల యాజమానులు సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని జిల్లా కలెక్టరు వెంకట రమణారెడ్డి సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లో పరిశ్రమాల యాజమానులు, జిల్లా సంక్షేమ, వెనుకబడిన హాస్టళ్ల అధికారులలో జిల్లా కలెక్టరు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మరమ్మతులు అవసరమైన సుమారు 100 సంక్షేమ వసతి గహాలను గుర్తించామన్నారు. వాటిలో రూఫ్ లీకేజీ, డ్రైనేజీ తదితర అత్యవసర మరమ్మతులు అవసరమైనటువంటి ప్రాధాన్యతగా 17 ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లలో, ప్రభుత్వం అందజేస్తున్న సాయంకు అదనంగా అవసరమయ్యే నిధులను, జిల్లాలోని పరిశ్రమల ప్రతినిధులు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా సహాయం చేయాలన్నారు. దీని కోసం అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అత్యవసర మరమ్మతులు కలిగిన 13 సాంఘిక సంక్షేమ వసతి గహాలు, 4 వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టల్లలో మరమ్మతులు చేపట్టడానికి సుమారు రూ.86లక్షల పైన అవుతుందన్నారు. ఈ నిధులను కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద జిల్లాలోని పలు పరిశ్రమల యాజమాన్యాలతో, సంబంధిత అధికారులు సంప్రదించి సమీకరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు కాంపౌండ్ వాల్, ఫెన్సింగ్ ఏర్పాటుకు ఎస్టిమేట్లు తయారుచేసి పంపాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతగా జిల్లాలోని పలు పరిశ్రమలు, ఇతర ఏజెన్సీలు సమాజానికి, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాల అమలుకు, జిల్లా యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ, సాధికార అధికారి చెన్నయ్య, వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికార అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్‌రెడ్డి, చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకష్ణారెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి నరేంద్రబాబు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పరిశ్రమల యాజమాన్యాలతో చర్చిస్తున్న కలెక్టర్ వెంకట రమణారెడ్డి

స్విమ్స్ అభివృద్ధి పనులకు రూ.95కోట్లు

పాలక మండలి సమావేశంలో మాట్లాడుతున్న టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సోమవారం ఉదయం సమావేశమైంది. ఈసమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పాలకమండలి నిర్ణయాలను టీటీడీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి మీడియాకు తెలిపారు. ఒంటిమిట్టలో అన్నప్రసాద సముదాయ నిర్మాణం కోసం రూ.4 కోట్లు కేటాయించినట్లు టీటీడీ ఛైర్మన్ తెలిపారు. త్వరలో గుజరాత్ రాష్ట్రంలో గాంధీనగర్, చత్తీస్‌గడ్ రాయపూర్‌లో శ్రీవారి ఆలయ నిర్మాణాలు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మరోవైపు టీటీడీపై కొంత మంది రాజకీయ ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా వైసీపీ పాలకమండలి దోపిడి చేస్తున్నారని చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సనాతన హిందు ధర్మప్రచారంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆలయాలు నిర్మించేందుకు శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్‌కి వచ్చిన విరాళాలతో దేశవ్యాప్తంగా 2450ఆలయాలు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. 275పురాతన ఆలయాలను పునఃరుద్దరణ చేస్తున్నామన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా వచ్చిన విరాళాల వ్యయానికి సంబంధించిన వివరాలతో శ్వేతపత్రం విడుదల చేస్తామని తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా పారదర్శకంగా పనిచేస్తూ ఉంటే రాజకీయ లబ్ది కోసం ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మరోవైపు తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు చర్యలు చేసుకుంటామని తెలిపారు. తిరుమలపై తరుచు విమానాలు వెళ్ళడంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా కర్నూల్ జిల్లా యాగంటిలో కళ్యాణ మండపంలో నిర్మాణం కోసం రూ.2.4 కోట్లు కేటాయించినట్లు సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

టీటీడీ పాలకమండలి నిర్ణయాలు

- స్విమ్స్ హస్పిటల్స్ ఆధునీకరణ కోసం రూ.95 కోట్లు కేటాయింపు
- పోలీస్ క్వార్టర్స్ నిర్మాణం కోసం రూ.3.5 కోట్లు కేటాయింపు
- వేదిక్ యూనివర్శిటిలో స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణం కోసం రూ.5 కోట్లు కేటాయింపు
- టీటీడీలో కంప్యూటర్లు ఆధునీకరణ కోసం రూ.7.4 కోట్లు కేటాయింపు
- టీటీడీ పరిపాలన భవనంలో సెంట్రలైజ్డ్ రికార్డు సెంటర్ ఏర్పాటుకు రూ.9.4 కోట్లు కేటాయింపు
- తిరుమలలో ప్లాస్టిక్ బదులుగా స్టీల్ డస్ట్ బిన్స్ ఏర్పాటుకు రూ.3.1 కోట్లు కేటాయింపు
- తిరుచానురు పద్మావతి అమ్మవారి పుష్కరిణిలో ఇత్తడి గ్రిల్స్ ఏర్పాటుకు రూ.6.5 కోట్లు కేటాయింపు
- తిరుపతిలో రామానుజా సర్కిల్ నుంచి రేణిగుంట వైపు బిటి రోడ్డు నిర్మాణంకు రూ.5 కోట్లు కేటాయింపు
- నగరి నియోజకవర్గం బుగ్గ గ్రామంలో కళ్యాణమండప నిర్మాణంకు రూ.2 కోట్లు కేటాయింపు

అంతేకాకుండా తిరుమలలో 4.15కోట్లతో అదనపు లడ్డు కౌంటర్లు నిర్మాణం 2.35 కోట్లతో హెచ్‌వీసి ప్రాంతంలో ఉన్న 144గదులు ఆధునీకరణ చేస్తామన్నారు. రూ.1.88కోట్లతో జీఎంసీ, ఎస్ఎంసి ఉపవిచారణ కార్యాలయాలు ఆధునీకరణ చేయనున్నట్లు తెలిపారు.

తిరుమలలో

భక్తుల రద్దీ సాధారణం

ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. రద్దీ పెద్దగా లేకపోవడంతో భక్తులు ఎటువంటి ఇబ్బంది పడకుండానే స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆదివారం అమావాస్య, సోమవారం పాడ్యమి మరోవైపు చెన్నైలో వర్షాలు హెచ్చరికలతో భక్తులు తమ తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారని చెబుతున్నారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని పది కంపార్ట్‌మెంట్లలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. నడకదారి వచ్చే భక్తులకు నాలుగు గంట సమయంలోనే శ్రీవారి దర్శనం పూర్తవుతుందని టిటిడి అధికారులు తెలిపారు. ఉదయం ఏడుగంటలకు సర్వదర్శనం క్యూలైన్‌లోకి టోకెన్లు లేకుండా ప్రవేశించిన భక్తులకు మాత్రం 12 గంటల పాటు శ్రీవారి దర్శన సమయం పట్టే అవకాశముందని తెలిపారు.

తుపాన్‌పై అప్రమత్తంగా ఉండాలి

స్పందనకు 15 అర్జీలు : కమిషనర్

స్పందన కార్యక్రమంలో అర్జీదారులతో మాట్లాడుతున్న కమిషనర్ హరిత

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి నగరంలో రానున్న తుపాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమం సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటి మేయర్ ముద్రనారాయణ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యల అర్జీలు, వినతులను పరిశీలించి పరిష్కరించాలని కమిషనర్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. వచ్చన పిర్యాధుల్లో కట్టకిందపల్లె శ్మశానంను ఆక్రమిస్తున్నారని, ప్రహరి గోడ నిర్మించాలని, బోరు మరమ్మతులు చేయించాలనే ఫిర్యాదుపై స్పందిస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకుంటామన్నారు. అధికారులకు సూచనలు చేస్తూ నగరంలోని శ్మశానాలను పరి శుభ్రంగా వుండేలా చూడాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజ్ సమస్యలపై వచ్చిన పిర్యాధులపై వెంటనే తగుచర్యలు తీసుకుంటామన్నారు. రానున్న తుపాన్‌పై అప్రమత్తంగా వుండాలని, ఎక్కడైనా చెట్లు కూలితే వెంటనే తొలగించేలా సిబ్బందిని కల్గి వుండాలన్నారు. అలాగే వర్షం నీరు సాఫిగా వెళ్లేలా అన్ని కాలువలు చక్కగా నిర్వహణలో ఉండాలని మేయర్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జరిగిన డయల్ యువర్ కమిషనర్‌కు 12 ఫిర్యాదులు, స్పందన కార్యక్రమంలో 15 అర్జీలు, ఫిర్యాదులు అందగా వాటిని పరిశీలించి తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, సెక్రటరి రాధిక, రెవెన్యూ అధికారులు కెఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికష్ణ, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, హెల్త్ ఆఫీసర్లు శ్రీనివాసులు, శ్రీనాధ్ రెడ్డి, డీఈలు విజయకుమార్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, సంజీవ్ కుమార్, దేవిక, గోమతి, మహేష్, నరేంద్ర, మేనేజర్ చిట్టిబాబు అధికారులు పాల్గొన్నారు.

శెట్టిపల్లి భూములపై

జేసీతో డిప్యూటీ మేయర్ భేటీ



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: శెట్టిపల్లి భూములు పరిష్కారంపై తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీతో భేటీ అయ్యారు. శెట్టిపల్లి భూముల సమస్య పరిష్కారంలో భాగంగా జాయింట్ కలెక్టర్‌తో డిప్యూటీ మేయర్ సమావేశమైన మాట్లాడారు. భూముల జంగిల్ క్లియరెన్స్ పూర్తవుతున్న తరుణంలో సంబంధిత రెవెన్యూ అధికారులను నియమించి భూముల సర్వే పనులను ప్రారంభించాలని కోరారు. ఆయన వెంట కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, రుయా వర్కింగ్ కమిటీ ఛైర్మన్ బండ్ల చంద్రశేఖర్ రాయల్, సప్తగిరి రాజా, సురేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

భాస్కర్ నాయక్‌కు సన్మానం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి అర్బన్ మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ హెచ్.ప్రభాకర్ రాజు సమక్షంలో ఎంఈఓ – 2గా పదవీ బాధ్యతలు చేపట్టిన యం.భాస్కర్ నాయక్‌ని ఎస్టీయూ తిరుపతి నగరశాఖ ఘనంగా సన్మానించింది. ఎంఈఓ– 2గా పదవీబాధ్యతలు చేపట్టిన భాస్కర్‌నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో విద్యా ప్రమాణాలు పెంపునకు తన వంతు కృషి చేస్తానన్నారు. కె.ధనంజయలు నాయుడు, బి.మునికష్ణ నాయుడు, పి.మురళీకష్ణ, దొరసామయ్య, లక్ష్మీపతి, మనోహర్ పాల్గొన్నారు.

ఏపీ లా సెట్- 2023లో

రాష్ట్రస్థాయిలో 101వ ర్యాంక్ సాధించిన కోమల హారిక

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల హెచ్‌ఈసి గ్రూపు చదివిన కోమల హారిక ఇటీవలే రాసిన ఏపీ లా సెట్– 2023లో 101వ ర్యాంకు సాధించింది. ఉత్తమ ర్యాంకు సాధించిన హారికను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.భువనేశ్వరి అభినందించి, భవిష్యత్తులో ఉన్నత న్యాయవాది, న్యాయమూర్తి స్థాయికి వెళ్లి తన కలను సాకారం చేసుకునే విధంగా ముందుకెళ్లాలని ప్రోత్సహించారు. మంచి ర్యాంకు సాధించిన హారికను కళాశాల అధ్యాపకులంతా అభినందించారు. హారిక మాట్లాడుతూ కళాశాలలో ఇంటర్మీడియట్ సిలబస్ చదువుతూ, మరోవైపు ఆర్ట్స్ సెక్రటరీ విధులు నిర్వహిస్తూనే గ్రంథాలయం వెళ్లి లా పుస్తకాలు చదివి, అధ్యాపకుల సూచనలను పాటించి ఇంత మంచి ర్యాంకు సాధించానని వెల్లడించారు. తన లక్ష్యం న్యాయమూర్తి కావాలని తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో కానీ, విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీలో కానీ లా చదువుతానని తెలిపారు. హారిక స్వగ్రామం తిరుపతి జిల్లాకు చెందిన బిఎన్ కండ్రిగ వీరిది మధ్యతరగతి కుటుంబం నాన్న రాఘవ సాంఘిక సేవకుడు, అమ్మ స్టాఫ్‌నర్స్ తల్లిదండ్రుల కష్టార్జితం సాకారం చేసే దిశగా తాను చదువుతానని హారిక వెల్లడించారు.

కాపాడబోతే 'కడతేర్చాడు'

- అల్లుడు చేతిలో మామ హతం - శాస్త్రి కాలనీలో ఘటన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి, తొట్టంబేడు

కూతురు బిడ్డల్ని కాపాడబోయి అల్లుడి చేతిలో మామ హతమైన సంఘటన ఆదివారం అర్ధరాత్రి తొట్టంబేడు మండలం రౌతు సూరమాల పంచాయతీ శాస్త్రి గిరిజన కాలనీలో చోటు చేసుకుంది. కాలనీవాసుల కథనం మేరకు.. స్థానిక కాలనీకి చెందిన లక్ష్మయ్యకు రామయ్య, చింతయ్య, మునయ్య, బలరామయ్య, రాములమ్మ, లక్ష్మమ్మ సంతానం. వీరిది ఉమ్మడి కుటుంబం. ఈ నేపథ్యంలో మునెయ్య, రత్నమ్మల కుమార్తె వెంకటమ్మను దొరవారిసత్రం మండలం కల్లూరు గిరిజనకాలనీ చెందిన చెంచయ్యకు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ముగ్గురు సంతానం. అయితే చెంచయ్య శాస్త్రి కాలనీకే ఇల్లరికం వచ్చి కూలీ నాలీ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో చెంచయ్య, వెంకటమ్మల మధ్య తరచూ వివాదాలు జరుగుతుండేవి. చెంచయ్య భార్యా పిల్లలను ఇష్టానుసారం కొడుతుండేవాడు. దీంతో చెంచయ్య కుటుంబం మొత్తం ఆదివారం వేరుశనగ ఒబ్బిళ్లు నిమిత్తం శ్రీకాళహస్తి మండలంలోని బండారుపల్లికు వెళ్ళింది. పనులు ముగించుకొని అదేరోజు రాత్రి శాస్త్రి కాలనీకి చేరుకోగా భార్యా,భర్తల నడుమ పెద్ద ఎత్తున గొడవ జరిగింది. ఇది చూసిన చెంచయ్య అత్త రత్నమ్మ నా కూతురు మనవళ్లను చంపేస్తున్నాడంటూ కేకలు వేయడంతో వారి కుటుంబ సభ్యులంతా అక్కడకు చేరుకున్నారు. పడితే భార్యాభర్తలు గొడవలు పడండి గానీ చిన్నపిల్లలతో ఏం పనంటూ చిన్నమామ చింతయ్య(32) పిల్లలను పక్కకు తీసుకెళ్ళాడు. దీంతో తాగిన మత్తులో ఉన్న చెంచయ్య నా కుటుంబ విషయంలో వేలు పెడతావా అంటూ రోకలి బండ తీసుకొని చింతయ్య తలపై బలంగా మోదాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డ చింతయ్య అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. చింతయ్య రక్తపు మడుగులో కూలిపోవడం చూసి నిందితుడు చెంచయ్య పారిపోయాడు. చెంచయ్య మామ రామయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు తొట్టంబేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

చింతయ్య మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

ఎన్‌యుకు వందశాతం ప్లేస్‌మెంట్ ట్రాక్ రికార్డు : పరిమల్ మాండ్కే

ప్రజాశక్తి- తిరుపతి సిటి : నీట్ యూనివర్శిటీ (ఎన్‌యు)కు వందశాతం ప్లేస్‌మెంట్ ట్రాక్ రికార్డు ఉందని ఆ యూనివర్శిటీ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ పరిమల్ మాండ్కే తెలిపారు. ఉన్నత విద్యలో ఆవిష్కరణ, అభివృద్ధి చెందుతున్న రంగాల్లో అభ్యాసం తీసుకురావాలనే లక్ష్యంతో స్థాపించబడిన విశ్వవిద్యాలయం ఎన్‌యు అని పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విజయవాడలో ఆదివారం ఉన్నత విద్యపై సాంకేతిక ప్రభావం అనే అంశంపై బహిరంగ సభ నిర్వహించి, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు యూనివర్శిటీపై అవగాహన కల్పించి, వారి అనుమానాలను నివృత్తి చేశామన్నారు. పరిశ్రమ ప్రస్తుతం ఎదుర్కొంటున్న నైపుణ్యాల అంతరాన్ని బాగా అర్థం చేసకోవడంతో, నేటి డైనమిక్ వాతావరణంలో సవాలు చేసే కేరీర్ అవకావాలను అందించడానికి ప్రోగ్రామ్ శ్రేణిని ఎన్‌యు అందిస్తుందన్నారు. 12వ తరగతి తర్వాత విద్యార్థులు డాటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీలో బిటెక్, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఎంటెస్ ప్రోగ్రామ్, 3 సంవత్సరాలు బిబిఏ, ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబిఏ) ప్రోగ్రామ్స్‌లో ప్రవేశం పొందవచ్చున్నారు. మా యూనివర్శిటీ పరిశ్రమలతో బలమైన అనుబంధాన్ని కలిగి ఉందని, వారి ప్రతిభ అవసరాలను బాగా గుర్తించామన్నారు. దీనికి తగ్గట్టుగా కార్పొరేట్లు, వ్యాపారులు కోరుకునే సాంకేతిక నైపుణ్యం కల్గిన నిపుణుల ద్వారా శిక్షణ ఇస్తున్నామన్నారు. వందశాతం ప్లేస్‌మెంట్ ట్రాక్ కల్గిన మా యూనివర్శిటీకినెర్నెస్ట్ అండ్ యంగ్, సిస్కో, మోర్గాన్ స్టాన్లీ, పిడబ్ల్యుసి, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆప్ ఇండియా, ఐబిఎం, జెన్‌పాక్ట్, వెస్టర్న్ యూనియన్ వంటి ప్రముఖ మార్కెట్ సంస్థలు మా ప్లేస్‌మెంట్ రిక్రూట్‌మెంట్‌లో పాల్గొంటాయని తెలిపారు. విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, స్కాలర్‌సిప్‌లు, వివరాల కోసం ఎన్ఐటి యూనివర్శిటీ.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి జగనన్న కృషి

పేరూరు పురుషోత్తం రెడ్డి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: రాష్ట్ర విభజన తర్వాత ఆర్థిక ఇబ్బందులతో పాటు అనే సమస్యలున్న ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ప్రముఖ లాయర్ పేరూరు పురుషోత్తం రెడ్డి తెలిపారు. ప్రముఖ హైకోర్టు లాయర్ మునిరెడ్డితో కలిసి ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న సామాన్యుల సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అర్హులైన ప్రతిఒకరికి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. ఇంటికి దీపం ఇల్లాలే అన్న 'నానుడిని దృష్టిలో ఉంచుకుని మహిళల సాధికారితలో భాగంగా అనేక పథకాలను నేరుగా మహిళలకు అందిస్తూ, వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. వాలంటరీల వ్యవస్థ ద్వారా ప్రతి ఒకరికి ముంగిటకు ప్రభుత్వ పథకాలను, సేవలను తీసుకెళ్లుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ముందు ఆలోచనలో భాగంగానే విద్యా వైద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ రంగానికి చెందిన వైద్యశాలలను, విద్యాసంస్థలను అభివృద్ధి చేసేందుకు పూనుకుని విజయం సాధించారన్నారు. 'ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, అనేక మందులను, చికిత్సలను సామాన్యులు, పేదలు, నిరుపేదలకు అందుబాటులోకి తీసుకొచ్చారని, ఈ నేపథ్యంలో కరోనా వంటి ప్రమాదకర వైరస్ మహ్మారిని కూడా రాష్ట్రం ధైర్యంగా ఎదుర్కొగలిగామని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కషి చేస్తున్న ఎంఎల్ఏ మధుసూదన్ రెడ్డి, పవిత్ర రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం జగన్ తో పురుషోత్తం రెడ్డి

'టీటీడీ బోర్డు తీర్మానాలపై దాపరికం ఎందుకు?'

ఖాళీగా ఉన్న తొమ్మిది వేల పోస్టులు ఎప్పుడు భర్తీ చేస్తారు?

పాలక మండలికి సిఐటియు సూటి ప్రశ్న

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి చర్చించి చేస్తున్న తీర్మానాలను ప్రజలకు ఎరుకపరచడానికి దాపరికం ఎందుకో అర్థం కావడం లేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో విమర్శించారు. గత ఏడాది నవంబర్ నెలలో జరిగిన బోర్డు తీర్మానాలు మాత్రమే టిటిడి వెబ్‌సైట్‌లో ఉంచారని గత ఏడు నెలలుగా ప్రతినెలా పాలకమండలి సమావేశం జరుగుతుంటే ఎందుకు తీర్మానాలను భక్తులకు, ప్రజలకు అందుబాటులో ఉంచటం లేదని ఆయన ప్రశ్నించారు. బోర్డు తీర్మానాలను తెలుసుకునే హక్కు భక్తులకు, ప్రజలకు ఉందని టీటీడీ బోర్డు ఇకనైనా బోర్డు తీర్మానాలను ఎప్పటికప్పుడు పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సోమవారం తిరుమలలో జరిగిన పాలకమండలి సమావేశంలో పలు అభివద్ధి పనుల గురించి చర్చించి కేటాయింపులు చేసిందని దీనిని అభినందిస్తున్నామని ఆయన అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాన్ని నమ్ముకుని పాతిక సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న అటవీ కార్మికులు, ఎఫ్ఎంఎస్ కార్మికులు ఇతర తాత్కాలిక నియామకాల పేరుతో పనిచేస్తున్న టీచర్లు, లెక్చరర్ల రెగ్యులరైజేషన్ గురించి పాలకమండలి చర్చించకపోవడం సమంజసం కాదని ఆయన విమర్శించారు. టీటీడీ పాలకమండలి ఖాళీగా ఉన్న 9000 పోస్టుల గురించి చర్చించి ప్రతిపాదనలు తయారు చేసి ఉండాల్సిందని ఆయన అన్నారు. 2/94 చట్టాన్ని అనుసరించి తిరుమల తిరుపతి దేవస్థానంలో ఖాళీగా ఉన్న 9000 పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీటీడీ అటవీ కార్మికులు కొందరిని పర్మినెంట్ చేశారని కొందరిని గాలికి వదిలేశారని, నిర్లక్ష్యం చేయబడ్డ కార్మికులు 950 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారని గుర్తుచేశారు. వారి గురించి చర్చించడానికి పాలకమండలికి తీరిక లేదా? అటవీ విభాగం తరహాలోనే మిగిలిన పోస్టుల భర్తీకి ఎందుకు బోర్డు మౌనం వహిస్తున్నదో సమాధానం చెప్పాలన్నారు. ఈవో ధర్మారెడ్డి తన వద్ద పనిచేస్తున్న వేలాదిమంది కాంట్రాక్ట్ కార్మికుల కష్టాల్ని పట్టించుకోవడం మాట అటుంచి వారి పై దుష్ప్రచారానికి పాల్పడటం, బెదిరింపులకు దిగడం సమంజసం కాదన్నారు. మానవతా దక్పథంతో ఇప్పటికైనా ధార్మికసంస్థలో వ్యవహరించాలని కోరారు. అడ్డగోలు విమర్శలు మాని, అడ్డగోలు సమాధానాలు చెప్పటం మాని సామాన్యులు, కష్టజీవుల పట్ల సానుకూల దక్పథంతో వ్యవహరించడం నేర్చుకోవాలని సూచించారు. టీటీడీలోని తొమ్మిది వేల పోస్టుల భర్తీకి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: నగరపాలక పరిధిలోని 34, 44 వార్డులలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఎంఈ వెంకటరమణారెడ్డికి సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు సాయిలక్ష్మి, నగర నాయకులు నరేంద్ర మాట్లాడుతూ వార్డుల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, రోజూ అరగంట కూడా నీరు వదలడం లేదని ఈ కారణంగా ఇబ్బందులు తప్పడం లేదని, వచ్చే నీటిలోనూ డ్రైనేజీ నీరు కలిసి కలుషిత నీరు వస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా మ్యాన్‌హోల్స్ అన్ని నిండిపోయి ఇళ్లలోని నీరు రిటర్న్ వస్తున్నాయని డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయించాలని కోరారు. నాయకులు వేణు, మునిరాజ, జయంతి, సోమశేఖర్, లోకేష్ వినతి అందించిన వారిలో ఉన్నారు.

ప్రభుత్వ ఆస్తులపై ప్రకటనలు, ఫ్లెక్సీలు నిషేధం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: స్వచ్ఛ సర్వేక్షన్లో భాగంగా ప్రభుత్వ ఆస్తులపై ప్రకటన బోర్డులు, ఫ్లెక్సీలు, గోడపత్రాలు నిషేధించడమైనదని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛసర్వేక్షన్లో భాగంగా ప్రజాఆస్తులు, వాహన, పాదచారుల రాకపోకలకు తీవ్రఅంతరాయం కలిగించే విధంగా వాల్ పోస్టర్లును అతికించుట, అశ్లీల వాల్ పోస్టర్లను గోడలపై అంటించడం, రోడ్డుకు అడ్డంగా ప్రకటన బోర్డులు పెట్టడం, ఆర్చీలు నిర్మించటం, బ్యానర్లు రోడ్డుకు అడ్డంగా కట్టడం, విచ్చలవిడిగా గోడలపై, దేవాలయాలపై, స్మశాన గోడలపై, రోడ్లపైనున్న వృక్షాలకు, పబ్లిక్ ఆస్తుల భవనాలకు, కాంపౌండు గోడలపై, సెంటర్ మీడియ, రోడ్డు కూడలిలో, కరెంటు స్తంభాలపైన, ఇతరత్రా పబ్లిక్, ప్రైవేటు స్థలాలపై చట్టవిరుద్ధంగా ప్రకటనలు చేయటం నిషేధించడమైనదని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించడానికి అయ్యే ఖర్చును సంబంధిత వ్యక్తుల నుంచి చట్టరిత్యా రాబట్టడం జరుగుతుందని తెలిపారు.

మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-సత్యవేడు: మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. సోమవారం సత్యవేడులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి పంటను విస్తారంగా పండించిన రైతులు ఈ సంవత్సరం ఈదురు గాలులు, తుఫాన్లకు తీవ్రంగా నష్టపోయి అరకొరగా పండించిన మామిడి పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో జిల్లాలోని గుజ్జు పరిశ్రమలు అయిన కాడికి దోచుకుని రైతులను తీవ్రంగా నష్టాల్లో ముంచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ విమర్శించారు. గత సంవత్సరం తోతాపురి మామిడి రకం సీజన్ ప్రారంభం నుండి రూ.పదివేల నుంచి సీజన్ ముగింపు దశలో టన్ను రూ.50 వేల వరకు వెళ్లిందని గుర్తు చేశారు. జిల్లాలోని మామిడి గుజ్జు పరిశ్రమ యజమానులు సిండికేట్ గా మారి ధరలు పెంచకుండా రైతులను నష్టాల ఊబిలోకి కూరుకుపోయే విధంగా అతి తక్కువ ధరలకు కొనడం దారుణమన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యాలు చెల్లించే ధరకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు నాయకులు రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహ వార్డెన్‌గా సాల్మన్‌రాజ్



ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని సాంఘిక సంక్షేమశాఖ వసతిగహ వార్డెన్‌గా సాల్మన్‌రాజ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాల్మన్ రాజ్ గతంలో వరదయ్యపాలెం సాంఘిక సంక్షేమ వార్డెన్‌గా ఐదేళ్లపాటు పనిచేసి బదిలీపై బుచ్చినాయుడుకండ్రిగకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న రవికుమార్‌ను వరదయ్యపాలెం మండలానికి బదిలీ చేశారు.

లోకేష్‌ను కలిసిన సుధాకర్‌నాయుడు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: యువగళం పాదయాత్రలో భాగంగా వెంకటగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను బుచ్చినాయుడు కండ్రిగ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుధాకర్‌నాయుడు కలిశారు. బాలకృష్ణ జన్మదినం సందర్భంగా బ్యానర్ ఏర్పాటుకు సంబంధించిన వివాదంపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

శ్మశానానికి దారి కావాలని వినతి

ప్రజాశక్తి-పెళ్లకూరు: శ్మశానానికి దారి సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం పెళ్లకూరు మండలంలోని తాళ్వాయిపాడు వాసులు తిరుపతిలోని కలెక్టరేట్‌కు చేరుకుని కలెక్టర్ వెంకటరమణారెడ్డికి వినతిపత్రం అందించారు. చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

జగనన్న సురక్షపై శిక్షణ

ప్రజాశక్తి-పెళ్లకూరు: పెళ్లకూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమంపై ఎంపీడీవో సురేష్ బాబు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి వాలంటీరు తమ విధి నిర్వహణలో భాగంగా వారికి కేటాయించిన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు.. చేకూరుస్తున్న లబ్ధిని తెలియజేయాలన్నారు. అలాగే వివిధ పథకాలపై వివరించారు. కార్యక్రమంలో సచివాలయ నూడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మినీ గురుకులంలో విద్యార్థుల జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని ఏ.పి.టి.డబ్ల్యు.ఆర్ మినీ గురుకుల పాఠశాలలో సోమవారం శ్రీ కష్ణ సేవా సమితి అధ్యక్షుడు శ్యామ్‌యాదవ్ దాతత్వంతో రోటరీ క్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో ఆరుగురు విద్యార్థుల జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెలా క్రమం తప్పకుండా సామూహిక జన్మదినాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఆరుమంది విద్యార్థినులచే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రోటరీ క్లబ్ వెస్ట్ అధ్యక్షుడు ధనంజయ రెడ్డి, రొటేరియన్స్ హరినాథ్ రెడ్డి , వాసు గౌడ్, సుబ్రమణ్యం, బలరాంరెడ్డి, మినీ గురుకులం హెడ్ మాస్టర్ ప్రియాతి మేరీ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ ఎంఈవో-2గా మునిసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడుకండ్రిగ మండల ఎంఈవో-2 గా వరదయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న మునిసుబ్రమణ్యం సోమవారం విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. బీఎన్ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదల ఆపద్బాంధవుడు..కిరణ్‌కుమార్

- గ్రామాల్లో విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి
- విద్యార్థిని శాంతి విద్యాభ్యాసానికి భరోసా
- అర్జీల సమస్యలకు తక్షణ పరిష్కారం
- ప్రశంసలు అందుకుంటున్న గూడూరు ఆర్డీవో

ప్రజాశక్తి -గూడూరు: 'నీ చదువు.. నా బాధ్యత.. ధైర్యంగా ఉండు తల్లీ.. కష్టపడి చదివి పదిమందికి సేవ చేయాలి. జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలి.' అని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ సోమవారం తన సాయాన్ని కోరి కార్యాలయానికి వచ్చిన అడపాల శాంతి అనే విద్యార్థిని ఆశీర్వదించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో గూడూరు మండలంలోని పురిటిపాలెం గ్రామానికి చెందిన అడపాల సుబ్రహ్మణ్యం కుమార్తె అడపాల శాంతి అనే విద్యార్థిని ఆర్డీవో కిరణ్ కుమార్‌ను కలిసి తాను పేద విద్యార్థిని అని.. తనకు ఇంటర్మీడియట్ చదువుకోవడానికి గురుకుల పాఠశాలలో అవకాశం కల్పించాలని కోరింది. వెంటనే స్పందిస్తూ సంబంధిత గురుకుల పాఠశాల అధికారులతో మాట్లాడి నిరుపేద విద్యార్థినికి కొండంత భరోసా కల్పించారు. 'నీ విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు పూర్తి బాధ్యతలు స్వీకరించి చదువుకు అయ్యే ఖర్చులు భరిస్తా' అని హామీ ఇచ్చారు. పేదరికం ప్రతిభకు అడ్డుకారాదని తలచి ప్రతిభ కలిగిన ఎందరో విద్యార్థులకు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ అండగా నిలుస్తున్నారు. నిరుపేదలు, అభాగ్యులకు కొండంత అండగా నిలుస్తూ నేనున్నానంటూ నియోజకవర్గ ప్రజలకు ఆర్డీవో సేవలు అందిస్తున్నారు. ఎంతో విశాల హృదయంతో సేవలందిస్తున్న ఆర్డీవో కిరణ్ కుమార్‌ను నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందిస్తున్నారు. నిరుపేదలు, తల్లిదండ్రులు లేని పిల్లలు విద్యకు దూరం కాకూడదనే ఆశయంతో పేద విద్యార్థులకు అభాగ్యులకు అండగా నిలుస్తూ సహాయ సహకారాలు అందిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. గూడూరు నియోజకవర్గంలోని నిరుపేదలు, విద్యార్థులు, వృద్ధులు, వితంతువులకు సాయమందిస్తున్నారు. పత్రికల్లో వచ్చే మానవీయ కథనాలకు స్పందిస్తూ నగదు సహాయం, బియ్యం, నిత్యావసరాలు అందించడం చేస్తుండటంతో ఆయన్ను అందరూ ఆశీర్వదిస్తున్నారు.

ఎస్వీ కళాశాలలో వైద్య సేవలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ ఉభయ కళాశాలల్లో సోమవారం కళాశాల జాతీయ సేవా పథకం, తిరుపతికి చెందిన వీణ డయాగ్నొస్టిక్ సెంటర్ సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి, డయాగ్నోస్టిక్ సెంటర్ ఎండీ డాక్టర్ పి.మౌళి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ అధునాతన వైద్య పరికరాలతో కీళ్లనొప్పులు, బిపి, షుగర్, జలుబు, గ్యాస్ట్రిక్ వంటి ఆరోగ్య సమస్యలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ టి.చంద్రయ్య, డాక్టర్ కె.సుజన్ కుమార్, కళాశాల వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: విద్యార్థులు క్రమశిక్షణతో చదువు కోవాలని.. ఎంపీపీ మునివేలు సూచించారు. వేపగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆణిముత్యాలు కార్యక్ర మంలో భాగంగా పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కె.జయకుమారి, పాఠశాల కమిటీ ఛైర్మన్ నరసింహులు, వైస్ ఛైర్మన్ అముద, గ్రామపెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఏఐటియుసి అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ ఐక్యగ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై సోమవారం కలెక్టర్ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈధర్నా కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఇంఛార్జి ఏ.హరీష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వందలాది మంది గ్రామ పంచాయతీ స్వచ్ఛ భారత్ కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా తమ సేవలను సమాజానికి అందిస్తూ, గ్రామాలను పరిశుభ్రం చేస్తూ, ప్రజలందరి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని అన్నారు. వారికి కొన్ని నెలలుగా జీతాలు అందక సతమతమవుతున్నారు. అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నారని, జీతాలు రాక పారిశుద్ధ్య కార్మికుల జీవితాలు దుర్భరంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో వున్న జీతాలను తక్షణమే చెల్లించాలని, గ్రామ పంచాయతీ కార్మికులందరికి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలి. అందరికీ పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. వెంకటమునీ, చెంగల్రాయులు, వెంకటేశ్వర్లు, రాజేష్, మారయ్య, పాపయ్య, సుధాకర్, మమత, లక్ష్మి, గీత పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలకు 81 మంది అర్హత

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతికి వెళ్లే విద్యార్థులు 120 మంది దరఖాస్తులు చేసుకోగా 81 మంది అర్హత సాధించినట్లు ప్రిన్సిపల్ బీటీ శ్రీదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థుల్లో ఎం హర్షవర్ధన్ 80, ముని పథ్వీ 80, పవిత్ర 79, వితేష్ కుమార్ 79 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు.

హాకీ క్రీడాకారులకు పూర్వ విద్యార్థుల సాయం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: హాకీ ఆటలో ఉత్తమ ప్రదర్శన కనబరుస్తున్న శ్రీకాళహస్తి ప్రాంత క్రీడాకారులకు స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 1986-87 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సోమవారం క్రీడా పరికరాలను వితరణ చేశారు. జాతీయ క్రీడ హాకీలో శ్రీకాళహస్తి ప్రాంత క్రీడాకారులు చోటు సాధించి ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులు విజయ్ కుమార్, సుకుమార్, దేసయ్య తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పదో తరగతి బాలుడు అమర్నాథ్‌గౌడ్‌ని అన్యాయంగా హతమార్చిన వారిని కఠినంగా శిక్షించాలని టీడీపీ బీసీ విభాగం నాయకులు డిమాండ్ చేశారు. అమర్నాథ్ హత్యను నిరసిస్తూ టీడీపీ నేతలు సోమవారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. ఆ పార్టీ బీసీ విభాగం పట్టణ అధ్యక్షుడు పోలూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలంలో పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థి అమరనాథ్ గౌడ్ ని హత్య చేయడం దారుణం అన్నారు. ఇందులో వైసీపీ నేతల హస్తం ఉందని ఆరోపించారు. వైసిపి పాలనలో ప్రజలకు భద్రత లేకుండా పోయిందని, ముఖ్యంగా జగన్ ప్రభుత్వం బీసీలను ఊచకోత కోస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆర్థిక సాయం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రేణిగుంట మండలం అత్తూరు దళితవాడ మారెమ్మ జాతరకు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ సోమవారం రూ.10 వేలు ఆర్థిక సాయమందించారు. జాతరలో ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా శ్రీకాళహస్తి మండలం భీమవరం గ్రామంలో మృతి చెందిన వెంకటయ్య కుటుంబానికి ఎమ్మెల్యే రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. వారి కుటుంబానికి అండగా నిలబడతానని హామీ ఇచ్చారు.

తిరుపతి చేరుకున్న బాలిక..

ఆదుకున్న దిశ మహిళా పోలీసులు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తెలంగాణ రాష్ట్రం అదిలాబాద్ జిల్లాకు చెందిన 15 సంవత్సరాల బాలిక తల్లిదండ్రులతో గొడవపడి మనసాపంతో ఆదివారం తిరుపతి ఆర్టీసి బస్టాండ్ చేరుకుంది. సెంటర్లో తచ్చాడుతుండగా దిశ పోలీసుల కంటపడింది. అమ్మాయికి మేమున్నాం అంటు ఆశ్రమం కల్పించి ఆదుకున్నారు. అంతే కాకుండా అమ్మాయికి కావాల్సిన ఆహార పదార్థాలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి పర్యవేక్షణలో దిశా మహిళా పోలీసులు నగరంలో నిరంతరం రెండు బందాలుగా ఏర్పడి మహిళల రక్షణే ధ్యేయంగా, డేగ కన్నుతో నిరంతరం పెట్రోలింగ్ చేస్తూ, ఎలాంటి ఘటనలకు తావు లేకుండా చూస్తున్నారని డిఎస్‌పి కాటమరాజు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి ఆధ్యాత్మిక నగరం కావడంతో ఇక్కడ ఎలాగైనా ఉండిపోవచ్చు, బతికి పోవచ్చు, దేవుడి సన్నిధి కదా అనే ఉద్దేశంతో ఇక్కడికి వచ్చేస్తూ ఉంటారని, వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఎలాంటి ప్రమాదం జరగకుండా చూసి వారి బంధు మిత్రులకు అప్పగించడం జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో జరుగుతూ ఉందన్నారు. ఇదే క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి చెందిన బాలికను కూడా వారి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి బంధువులకు అప్పగించామన్నారు. బాలికను క్షేమంగా అప్పగించిన పోలీసులకు అమ్మాయి తల్లిదండ్రులు, బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. మీ సమస్యలను దిశ మహిళా పోలీసులకు తెలియపరచండీ మీకు ఎల్లవేళలా వారు అండగా ఉంటారని ఎస్పీ తెలిపారు. దయచేసి ఆడపిల్లలు ఇంటి నుండి ఒంటరిగా పారిపోవడం మంచి పద్ధతి కాదని ఎస్‌పి మరో మారు విజ్ఞప్తి చేశారు.

జార్ఖండ్ వ్యక్తి మృతి

ప్రజాశక్తి -సత్యవేడు: చిన్నఈటిపాకం పంచాయతీలోని పాలగుంట గ్రామంలో ఊరి చివరన పొదల్లో గ్రామస్థులు ఓ శవాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ పురుషోత్తంరెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడి ప్యాంటు జేబులోని ఓ ఐడీ కార్డు ఆధారంగా జార్ఖండ్ రాష్ట్రం గడువా జిల్లా బాలేకాడ్ గ్రామానికి చెందిన ఉమేష్ సింగ్‌గా గుర్తించారు. ఇతను సమీపంలోని ఓ ప్రైవేటు పరిశ్రమలో కూలీగా పనిచేస్తుండేవాడు. పోలీసులు విచారిస్తున్నారు.

బీజేపీకి గుట్టా నాగరాజు రాయల్ రాజీనామా

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): భారతీయ జనతా పార్టీలో గత 20 ఏళ్లుగా పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కష్టపడ్డానని.. కష్టపడిన వారికి గుర్తింపు రాదని పైరవీలు చేసే వారికే ప్రాధాన్యం ఇస్తారని ఆలస్యంగా తెలుసుకున్నానని బిజెపి సీనియర్ నేత గుట్టా నాగరాజు రాయల్ అన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగరాజు రాయల్ మాట్లాడుతూ బిజెపి ఎంతో క్రమశిక్షణగా ఉండే పార్టీ అనుకొని చేరామని.. 20 ఏళ్లుగా పార్టీలో కొనసాగుతూ వివిధ కార్యక్రమాలపై కార్యకర్తలతో కలసి నిర్ణయాలు తీసుకునే పరిస్థితి మునుపు ఉండేదన్నారు. అయితే బీజేపీ ముఖ్య నాయకులు అనే చెప్పుకునే వారు వారి వ్యక్తిగత అభివద్ధిని చూసుకుంటున్నారే తప్ప పార్టీ క్యాడర్‌ను పట్టించుకునే పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చోట కొనసాగడం ఇక మంచిది కాదని రాజీనామా నిర్ణయం తీసుకున్నానన్నారు. రాజీనామా చేసిన వారిలో ఉప్పు శంకర్, దండు ప్రభాకర్, సుధీర్ కుమార్, కిషోర్, రామగోపి ఉన్నారు.

టీడీపీతోనే శాలివాహనుల అభివృద్ధి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శాలివాహన సామాజిక ప్రజల అభివృద్ధి జరుగుతుందని తిరుపతి పార్లమెంటు డివిజన్ బీసీ శాలివాహన సాధికార సమితి అధ్యక్షులు ఆముదాల తులసీదాస్ స్పష్టం చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు బీసీ శాలివాహన సాధికార సమితి అధ్యక్షులుగా పదవి రావడానికి కృషి చేసిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి, పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు, రాష్ట్ర బీసీ విభాగ అధ్యక్షులు కొల్లు రవీంద్రకి, రాష్ట్ర శాలివాహన సాధికార సమితి అధ్యక్షులు పోతులయ్యకి, టిడిపి తిరుపతి ఇన్‌ఛార్జి మన్నూరు సుగుణమ్మకు, తిరుపతి పార్లమెంటు డివిజన్ అధ్యక్షులు నరసింహ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 24 లక్షల మంది శాలివాహన సామాజిక వర్గానికి చెందినవారు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర శాలివాహన కమిటీ మెంబర్ పొన్న రవికుమార్, ధనలక్ష్మి, వాణి, రాజేష్ పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): రాహుల్ గాంధీ 53వ జన్మదిన పురస్కరించుకుని సోమవారం ఎన్ఎస్ యుఐ తిరుపతి అధ్యక్షులు షేక్ జావేద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జావేద్ మాట్లాడుతూ ఈ దేశంలో విద్యా వ్యవస్థను పటిష్టంగా అమలు చేయగలనా గొప్ప కార్యసిద్ధులు రాహుల్ గాంధీ అన్నారు. షేర్ అలీ, నజీర్ పాల్గొన్నారు.

Before The Ist Addl. Motor Accident Claims Tribunal : Nellore
I.A.No. 263 / 2020
M.V.O.P.No. 660 / 2017

Pamidi Subhashini - 1st Claimant / 1st Petitioner
Versus
1. **Sk. Karimunnisa**
2. **The New India Assurance Co.Ltd.,** rep.by its D.M., Ongole
3. **V.Lakshman** - Respondents
4. **M. Anand Kumar**
5. **M.Lakshmi Prasad**
6. **The Oriental Insurance Co. Ltd.,** rep.by its Branch Manager, Nellore. - 4 to 6 Proposed Respondents

Notice to 3rd Respondent

V.Lakshman, S/o **Chenchaiah,** Chennuru Village, Gudur Mandal, SPSR Nellore District.

పై నెంబరున 1వ పిటిషనరు పై తెలిపిన 4, 5 మరియు 6 వారలను Proposed Respondents గా (మెయిన్ M.V.O.P.లో 4,5 & 6 రెస్పాండెంట్లుగా) చేర్చమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే28-06-2023** దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.శ్రీనివాసులు, ఎం.ఎ., ఎం.ఎల్.,
1వ పిటిషనరు తరపు అడ్వకేట్, కావలి.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : PUTTUR
I.A.NO. 186 / 2023, O. S. NO. 4 /2023
BETWEEN:
Chinthagunta Sivasankar Reddy ...PLAINTIFF
AND:-
G. Sujatha and others ......DEFENDANTS
NOTICE TO THE RESPONDANTS NO.1 TO 4 BY WAY OF PAPER PUBLICATION
1. G. Sujatha, W/o. Late. G. Chengalraju (R1).
2. G. Rajesh, S/o. Late G. Chengalraju (R2).
3. G. Kalpana, D/o. Late G. Chengalraju (R3).
4. G. Priya, D/o Late G. Chengalraju (R4)

All are residing at D.No.18-7-1B, Flot C 118, Kadhi Colony, Opp. Sivasakthi Kalyana Mandapam, Tirupati Urban, Tirupathi Dist. A.P., and also residing at S.B.R. Puram Village and Post, Vadamalapet Mandal, Tirupati Dist., A.P.
Sir / Madam,
Please take notice that the above suit filed against the Defendants recovery of pronote debts by the Plaintiff and also filed apetition in I.A.No.186/2023 for attachment of immovable property, same is posted to 27-06-2023, for your appearance. If you have got any objections you may appear before the above said Court, Puttur at 10.30 A.M. on 27-06-2023, either in person (or) through an Advocate and file your objections if any, if you fail to appear on that day, the matter will be decided experte.
Sri Gali Ramesh, B.com, B.L.,
Advocates Puttur.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : PUTTUR
O. S. NO. 4 / 2023
BETWEEN:
Chinthagunta Sivasankar Reddy ...PLAINTIFF
AND:-
G. Sujatha and others ......DEFENDANTS
SUIT SUMMON TO THE DEFENDENTANTS NO.1 TO 4 BY WAY OF PAPER PUBLICATION
To
1. G. Sujatha, W/o. Late. G. Chengalraju (D1).
2. G. Rajesh, S/o. Late G. Chengalraju (D2).
3. G. Kalpana, D/o. Late G. Chengalraju (D3).
4. G. Priya, D/o Late G. Chengalraju (D4)

All are residing at D.No.18-7-1B, Flot C 118, Kadhi Colony, Opp. Sivasakthi Kalyana Mandapam, Tirupati Urban, Tirupathi Dist. A.P., and also residing at S.B.R. Puram Village and Post, Vadamalapet Mandal, Tirupati Dist., A.P.
Sir / Madam,
Please take notice that the Plaintiff herein filed the suit against the Defendants, for recovery of pronote debts same is posted to 27-06-2023, for your appearance. If you have got any objection you may appear before the above said court at 10.30 A.M. on 27-06-2023, either in person (or) through an Advocate and file your objections if any, If you fail to appear on that day, the matter will be decided experty.
Sri Gali Ramesh, B.com, B.L.,
Advocates Puttur.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE::PUTTUR
O.S.NO. 3 / 2023
Between:
Chinthagunta sivasankar Reddy ....Plaintiff
AND:
G. Sujatha and others ....Defendants
SUIT SUMMON TO THE DEFENDANTS NO.1 TO 4 BY WAY OF PAPER PUBLICATION
TO
1. G. Sujatha, W/o Late. G. Chengalraju (D1)
2. G. Rajesh, S/o Late. G. Chengalraju (D2)
3. G. Kalpana, D/o.Late. G. Chengalraju (D3)
4. G. Priya, D/o Late G. Chengalraju (D4)

All are residing at D.no.18-7-1b, Flot C 118, Kadhi Colony, Opp. Sivasakthi Kalyana mandapam, Tirupati Urban, Tirupati Dist,A.P., and also residing at S.B.R Puram Village and Post, Vadamalapeta Mandal, Tirupati Dist.,A.P
Sir / Madam,
Please take the notice that the plaintiff herein filed the suit against the defendants, for recovery of pronote debts same is posted to 27-06-2023, for your appearance. If you have got any objections you may appear before the above said court at 10.30A.M. on 27.06.2023, either in person (or) through an Advocate and file your objections if any, if you fail to appear on that day, the matter will be decided exparte.
Sri. Gali Ramesh, B.com., B.L.,
Advocates, Puttur

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE::PUTTUR
I.A.NO.185/2023, O.S.NO. 3/2023
Between:
Chinthagunta sivasankar Reddy ...Plaintiff
AND:
G. Sujatha and others ....Defendants
NOTICE TO THE RESPONDENTS NO.1 TO 4 BY WAY OF PAPER PUBLICATION
1. G. Sujatha,W/o Late. G. Chengalraju (R1)
2. G. Rajesh, S/o. Late. G. Chengalraju (R2)
3. G. Kalpana, D/o.Late.G. Chengalraju(R3)
4. G. Priya, D/o. Late. G. Chengalraju(R4)

All are residing at D.no.18-7-1B, Flot C 118, Kadhi Colony, Opp. Sivasakthi Kalyana Mandapam, Tirupati Urban, Tirupati Dist,A.P., and also residing at S.B.R Puram Village and Post, Vadamalapeta Mandal, Tirupati Dist.,A.P
Please take notice that the above suit filed against the defendants recovery of pronote debts by the plaintiff and also filed a petition in I.A.NO.185/2023for attachment of immovable property, same is posted to 27-06-2023, for your appearance .if you have got any objections you may appear before the above said court,Puttur at 10.30A.M. On 27.06.2023, either in person (or) through an Advocate and file your objections if any , if you fail to appear on that day, the matter will be decided exparte.
Sri. Gali Ramesh, B.com., B.L.,
Advocates, Puttur

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: PUTTUR
I. A. NO. 307 / 2023
O.S.NO. 12/2010
Between:
Samanthi Papaiah Naidu (died) and others .....Petitioner / Plaintiff
And;
S. Munirathnam Naidu (died) and others .....Respondents/Defendants
NOTICE TO RESPONDENT NO.3 AND 4
TO
1. M. Krishnaiah - R3, S/o Munaswamy Naidu,
2. M. Sreenivasulu - R4, S/o M.Krishnaiah.

Both are residing at Gajulamandyam Village, Renigunta Mandal, Tirupati Dist.
Sirs,
Please take notice that the Petitioners filed the above I.A. against you and others to amend the plaint scehdule boundaries etc in the above suit. The said I.A. is posted to 22-06-2023 for your appearance. If you have got any objections you may appear on 22-06-2023 at 10.30A.M. either in person or through your counsel and file your objections. In the event of your failure, the matter will be be decided exparte.
Sri. K. Purushotham, M.A., B.L.,
Advocate, Puttur